# మంచిని పెంచిచూడు

నిమలారామం

నిప్పుల వర్షం కురుస్తోంది. ఇంటి ముంగిట - నడికప్పు మీద - ఇక్కడ అక్కడ అని లేదు. లోకమంతా ఒకటే ఎండ మండుటెండ

పాపం, ఆ నిప్పుల వానలోనే తడుస్తూ పిల్లలిద్దరూ బడికి వెళ్ళారు షాపునుంచి అరికాళ్ళు కాల్చుకుంటూ అతను వచ్చే వేళవుతోంది

కళ్ళు మూసి తెరిస్తే చాలు భగభగమండి పోతున్నాయి కన్నీరయినా ఒత్తుకోకుండా రెప్పలు వాల్చకుండా గుమ్మం వైపే చూస్తోంది అరవింద

గుమ్మం ముందు/ ఏదో కారు ఆగేసరికి ఉలిక్కిపడింది ఆమె ఆ ఇంటి ముందు ఏనాడూ అటువంటిది జరగలేదు అంతేకాదు ఆ కారులోంచి ప్రభాకర్ క్రిందికి దిగి వస్తున్నాడు ఇది మరీ ఆశ్చర్యం ఆమె రక్తాన్ని గడ్డకట్టిస్తూ మరో వ్యక్తికూడా కారుదిగి గుమ్మంలో అడుగు పెట్టింది

" ఈవిడేనా నీ భార్య!" ఆమె ఆంతర్యమంతా ముఖంలోనే ప్రత్యక్ష మవుతోంది

ప్రభాకర్ మౌనంగా తల పంకించాడు

అరవింద చటుక్కున స్పృహ తెచ్చుకొని చిరునవ్వు నవ్వింది "అవునండి నేనే వారి భార్యను అక్కడే నిలబడిపోయారేం? లోపలికి రండి."

ఇంట్లో ఉన్న ఒక కుర్చీని తెచ్చి వేసింది అరవింద పక్కనే కర్రపెట్టెమీద చతికిల పడ్డాడు ప్రభాకర్

"మరి నేనెవర్నో నువ్వడగనేలేదు ."

అరవింద అర్థవంతంగా నవ్వి ఊరుకుంది.

ఆమె ముఖం జేవురించింది. "నీ కన్న నా ఆవిడే తెలివైనది ప్రభా! పరిచయం చేయాలన్న జ్ఞానమేనా లేదు నీకు!"

అరవింద మనస్సు చివుక్కుమంది. మనో ద్వేగాన్ని అణచుకుంటూ, " , పోనీ మీరు చెప్పండి " అంది

"చెప్పమంటావా ప్రభా!" ఆమె ందుకో గలగలా నవ్వింది

ప్రభాకర్ చిరాగ్గా తల త్రిప్పుకున్నాడు

"నిజం చెప్పమంటావా ?"

"అబద్ధం చెప్పాలనుకుంటున్నారా?" అరవింద చిన్నగా నవ్వింది

"నిజం విని భరించలేనేమోనని!"

"అందమైన అబద్ధంకన్న చేదైన నిజాన్ని భరించగల శక్తిని వారే నాకు ప్రసాదించారు"

అరవిందమధురమందహాసానికిఆమె ముఖం జేవురించింది ఏదో వికృత హాసం ఆమె పెదాలమీద నృత్యం చేసింది చటుక్కున ప్రభాకర్ చెయ్యి పట్టుకుని, " ప్రభా, నేనూ ప్రేమించుకున్నాం . పెళ్ళి చేసుకోవా లనుకున్నాం ." అంది ఆమె

అరవింద చిరునవ్వుకి చెక్కు చెదరలేదు.

"మీరు కాళింది కదూ"



"అవును, నీకెలా తెలుసు?" ఆమె తెల్లబోయింది

'ఇప్పుడేగా మీరు చెప్పారు!"

"ఏమని? నా పేరు చెప్పిందే?"

"మీరు చెప్పిందేదో వారు నాకిదివరకే చెప్పారు. మీ పేరూ చెప్పారు"

కాళింది ప్రభాకర్ వైపు చురుగ్గా చూసింది "ఛ! సిగ్గు లేకుండా మన ప్రేమాయణమంతా పెళ్ళానికి చెప్పుకున్నావా?"

"చెబితే తప్పేముందండి!"

అరవింద ఎంత నిదానంగా మాట్లాడుతోందో కాళింది అంత చిటుబుటలాడటం మొదలుపెట్టింది "ఈ మొగాళ్ళెప్పుడూ ఇంతే! ప్రేమించిన దాన్ని సుఖపెట్టలేరు కట్టుకున్నదాన్నీ ఆదరించలేరు"

"క్షమించండి ఆయన నాకెప్పుడూ ఏలోటూ చేయలేదు"

కాళింది వెన్నుమీద కొర్రి వాత పెట్టినట్లయింది. ఆమె ఆ ఆఘాతం నుంచి తేరుకునే లోపల, " . మీరు మాట్లాడుతూండండి నేనిప్పుడే వస్తాను" అంటూ లోపలిగదిలోకి వెళ్లిపోయింది అరవింద. కాఫీ పెడుతున్నదేకాని ఆమెకు పొంగివచ్చే దుఃఖం ఆగటంలేదు. దృష్టంతా బయట గదిలోని సంభాషణమీదే ఉంది.

"నీ భార్య పేరేమిటి?"

"అరవింద"

"పాపం, అందమైన పేరు చూసిపెట్టుకున్నావ్! ఎంతయినా రచయితవి కదూ!"

"పెంచినవాళ్ళు పెట్టింది. నేను పెట్టింది కాదు."

"ఇంతే పెట్టారా? ఇంకేమన్నా పెట్టారా?"

"ఆ! పెట్టారు. ఆమె వెన్నలాంటి మనసు"

"ఓహో! ఆ వెన్నకాచిన నెయ్యిలో మునిగితేలుతూ హాయిగా ఖుషీగా ఉన్నానంటావ్! లంతేగా!"

" .. "

"నన్ను పెళ్లాడి ఉంటే నెయ్యిలో ఏం ఖర్మం తేనెలో కాదు కాదు, అమృతంలో ఓలలాడించేదాన్ని. ఫ్చ్! ఒట్టి కబుర్లకే ఇంత గొప్పగా చెప్పకుంటున్నావు!"

"ఛ! ఏమిటామాటలు? అరూ వింటుంటే బాధపడుతుంది"

"అబ్బా! అరూటా—అరూ ముద్దుపేరు కాబోలు! ఆవిడకు బాధపడ్డంకూడా చేతవునా? బహుశ, ఇటువంటి బాధల్ని తట్టుకునే శక్తిని నువ్వే ప్రసాదించావేమో!"

" "

"నాతో మాట్లాడ్డానిక్కూడ కష్టంగా ఉంది కదూ!"

"ఎందుకు కష్టం?"

"లేకపోతే ఏమిటి? ఎన్నాళ్లకో కనిపించింది కదాని మనసిచ్చి మాట్లాడుతున్నావా? ఒకనాడు నీ హృదయ సామ్రాజ్యాన్నేలుకున్న మనిషికి నువ్విచ్చవలసిన మర్యాదేనాయిది?.."

"అబ్బబ్బ ఏమిటిది కాళిందీ! . తోటి ఆడదనేది వింటే బాధ పడుతుందన్న ఆలోచనయినా లేకుండా?"

"పాపం, కట్టుకున్నది వింటేనే ఇంత బాధపడిపోతుందని ఇదయిపోతున్నావ్? శాశ్వతంగా నాకు దక్కకుండా పోయినందుకు నేనెంత కుమిలిపోవాలి?"

"నీకేం? నువ్వెప్పుడూ హాయిగానే ఉన్నావు" ప్రభాకర్ కంఠంలో కాఠిన్యత పెరుకుంది.


"అని నువ్వనుకుంటే సరిపోతుందా? నువ్వులేని భోగభాగ్యాలు సాకు సుఖాన్నివ్వవని నేనిదివరకే చెప్పాను. నువ్వు ఎప్పుడయినా వాగోడు వినిపించుకున్నావా?"

"ఛ! ఇప్పుడలాంటి మాటలనకు కాళిందీ! నీకూ—నాకూ పెళ్లయిందికూడా!"

"నాకి పెళ్లిళ్లమీద నమ్మకం లేదు"

వంటింట్లో ఉన్న అరవింద ఉలిక్కిపడింది చేతనున్న గ్లాసులోని కాఫీ తొణికి కాలిమీదపడి చుర్రుమంది

"ఛ ఛ! నీకంతకంతకీ వివక్షత లేకుండా పోతోంది మనమాటలు వింటే ఎవరయినా నవ్వుతారు"




"నవ్వితే నవ్వనీ! నేనిప్పుడెవర్నీ లెక్కచేయదలుచుకోలేదు"

"అంటే?"

అరవింద గుండెలు దడదడలాడాయి నిస్సత్తువగా కూర్చున్న చోటనే కూలబడిపోయింది

"ఇంకా అర్థంకాలేదా?"

"అర్థం కాకుండానే ఉండటం మంచిది"

"ఇదేనా నీ ఆఖరు మాట!"

"ఎప్పుడూ నాది ఒకటేమాట! పదేళ్ల నాడూ ఇదే చెప్పాను పదేళ్ల తర్వాతకూడ ఇదే చెపుతాను"

"శ్రీరామచంద్రుడివి కదూ! ఆడినమాట తప్పవు పాపం"

"గుర్తు తెచ్చుకో కాళిందీ నేనెప్పుడూ నిన్ను మభ్యపెట్టలేదు కావాలని నువ్వే సంకెళ్లు తగిలించుకోవాలనుకున్నావు అవి ముడివడకుండా విడిపించి నిన్ను రక్షించాను"

"కాదు నా సంకెళ్లనుంచి నిన్ను నువ్వు రక్షించుకున్నావు"

"అలాగని నేనెప్పుడూ అనలేదు అంత స్తుత్తికి మించి ఆలోచనలు చేయటం ఎ బోటి వాడికి తగదు తగనిపని నేనెప్పుడూ చేయలేదు"

"నిన్ను మరీ మంచివాడిగా చిత్రించుకుంటున్నావు .నేనుచెడ్డదాన్నని చెప్పాలనా?"

"ఇలా మాటమాటకి అంతరార్థాలు తీస్తే నేనేం చెప్పగలను కాళిందీ!"

"పోనీ చెప్పదల్చుకున్నదేదో అర్థమయ్యేలా చెప్పు."

"నేనిప్పుడు కొత్తగా చెప్పాల్సిందేముంది?

నీకు తగినవాణ్ణి చూసి పెళ్లిచేసుకున్నావు అదే నాకానందం !"

"కాదు. అసూయ "

ప్రభాకర్ నవ్వు వంటింటి వరకు తెరలు తెరలుగా ప్రాకివచ్చింది "అసూయ పడ టానిక్కూడా సమ ఉజ్జీ కావాలి కాళింది ! నీ భర్తెక్కడ ? నేనెక్కడ ?"

"కాని, అతడికి నాభర్త అయ్యాకనే ఆ అంతస్తొచ్చింది అంతకు ముందు నీకన్నా కటిక దరిద్రుడు "

" ." అరవింద కడుపులో దేవినట్లయింది

"మాట్లాడవేం ?

"దరిద్రులకు ఇష్టంవచ్చినట్లు మాట్లాడే హక్కులేదు కాళిందీ !"

"కాని నా భర్తకు ఇప్పుడన్ని హక్కులూ ఉన్నాయి "

"అది అతని అదృష్టం "

"కావాలనుకుంటే నీ దయ్యేది "

"నేను అటువంటిది కావాలని ఎప్పుడూ కోరుకోలేదు "

"అలా ఎందుకనటం ! కావాలనే నన్ను కాలదన్నానని చెప్పరాదూ !"

'అలా అనుకుంటేనే నీకు తృప్తిగా ఉందా ?" ప్రభాకర్ గొంతులో అంతకంతకు ఓర్పు నశిస్తున్న జాడలు పొడ సూపాయి

"మరో విధంగా అనుకోటానికి నా మాట విన్నావు కనకనా ?"

"ఇప్పుడవన్నీ అనుకొని ప్రయోజనంలేదు

## మంచిని పెంచిచూడు

కాళిందీ ! అందిన దాంట్లోనే ఆనందం అనుభవించటం ప్రతిమనిషి నేర్చుకోవాలి "

"నువ్వు నా కందని వాడివి కావే !"

కాళింది నవ్విన నవ్వడి – అరవింద గుండెల దాకా పాకి వచ్చింది

"ఛ ! ఏమిటామాటలు ? అరూ వింటుంటే ఎంత బాధపడుతుందో తెలుసా ?"

"ఇప్పుడు నీ ప్రియభార్య మన మాటలు వినటంలేదనుకుంటున్నావా ?"

"అంటే ? ఆమె వినాలనే ఇన్ని మాటలంటున్నావా ?"

"అవును నీ మీద నాకెంత హక్కుందో తెలియజెప్పాలనుకుంటున్నాను "

"అంతా నీ భ్రమ ! ఇటువంటి చిన్న చిన్న టపాకాయలకి బెదిరిపోయే పిరికిది కాదు అరవింద."

"ఓహో ! అంత ధైర్యవంతురాలా ?"

"అవును ఈ పేద బ్రతుకులో ఆనంద మేదయినా మిగిలి ఉందంటే ఆమెతోటి గడిపే క్షణాలు మాత్రమే !"

"గడ్డిపూలని చూసి మురిసిపోయే వాడికింతకన్న ఏం తెలుస్తుందిలే !"

"కాగితపూలకన్న గడ్డి పూలెప్పుడూ మెరుగే కాళిందీ !"

"ఇంటికి పిల్చి అవమానించాలనుకుంటున్నావా ?"

"లేదు పిలవకుండానే వచ్చి మమ్మల్ని అవమానించాలని నువ్వే అనుకుంటున్నావు లేకపోతే, ఇంత పరుషంగా మాట్లాడగలిగే దానివి కాదు "

"ఇన్ని మాటలెందుకు ? పొమ్మని ఒక్క మాటతో చెప్పరాదూ ?"

"రమ్మని చెప్పని వాణ్ణి పొమ్మని ఎలా గంటాను ?"

"ఛీ ! నువ్వూ ఒక మగాడివేనా ? సిగ్గు విడిచి మనసంతా విప్పిచెబితే ఆదరించటం పోయి అవమానించి పొమ్మంటావా ? ఒకసారి వెనక్కుతిరిగి చూసుకో ! నీ బ్రతుకంతా తెలుస్తుంది ఇంతకాలం ఆడదాని అభిమానాన్నే చూసావు – ఇకముందు ప్రతీకారాన్ని చూస్తావు ! "

అరవింద ఇంక భరించలేకపోయింది గబగబ కాఫీ కప్పుతో వంటింటి బయటకు వచ్చింది ప్రభాకర్ స్థాణువులా నుంచున్నాడు కాళింది అక్కడలేదు ! అరవింద పరిస్థితి అర్థం చేసుకునేసరికి బయట కారు స్టార్టయిన శబ్దం వినిపించింది ఆమెకేక నోట్లో ఉండగానే కళ్లల్లోకి దుమ్ము విరజిమ్ముతూ కాళింది కారు రంయ్‌మని దూసుకుపోయింది !


* * *

"ఏమండీ ! ఏమిటీ అన్యాయం ?" అంటూ బావురుమంది అరవింద

"బాధ పడకు అరూ ! నువ్వే దిగజారిపోతే ఇంక పిల్లలకి, నాకు ధైర్యం చెప్పే వాళ్ళెవరున్నారు ?" ఊచల మధ్యనుంచి ఆమె చేతులు పట్టుకుంటూ అన్నాడు ప్రభాకర్ చటుక్కున కన్నీళ్లొత్తుకొని, "అసలీ




ఎన్నడూ లేదు . పోలీసోళ్లు కూడా సమ్మె చేస్తున్నారేంటి!...'
'ఛీ ! సమ్మె చేస్తున్నవాళ్లు మధ్యవున్నారు ! గొడవలు జరగకుండా పోలీసు బందోబస్తు ఎక్కువ చేసేరు... అంతే !!'



కేసులో వీరెలా ఇరుక్కున్నారు నాకంతా నిజం చెప్పండి " అని అడిగింది అరవింద

"నీదగ్గర ఎప్పుడయినా ఏదయినా దాచానా అరూ! నిజంగా నాకేం తెలియదు మా షాహుకారు స్టేటుమెంటు చూస్తే కావాలనే నన్నీ కేసులో ఇరికించాడనిపిస్తోంది పేదవాడి బ్రతుకు అందరికీ లోకువ ఇన్నేళ్లుగా నామంచితనం చూసాడు అయినా ఈనాడు అన్యాయం చేయటానికి క్షణం వెనుకాడాడు కాదు "

"ఇక తప్పించుకునే మార్గమే లేదంటారా ?"

"ఈ కటకటాలవెనక్కు రానేకూడదు వచ్చాక తప్పించుకోవటం నాలాంటివాడి కంత సులభంకాదు "

"ఇప్పుడు నేనేంచేయను ? మీరు లేకుండా ఎలా బ్రతకను ?"

"అధైర్యపడి ప్రయోజనం లేదు అరూ!

# మంచిని పెంచిచూడు

మన ప్రయత్నం మన చేద్దాం ఆ తర్వాత ఎలా జరగాల్సిఉంటే అలా జరుగుతుంది!"

"షాహుకారుగార్ని కల్సుకొని మాట్లాడమంటారా ?"

"ప్చ్! లాభంలేదు విజిలెన్సు ఆఫీసరు ఎవరో తెల్సుకో! ఆయనకి నిజం చెప్పుకుంటే ఏమన్నా మార్గం కనిపించవచ్చు "

"అలాగే! నాశయశక్తులా ఆయనకు నచ్చచెపుతాను "

"మళ్ళీ ఎప్పుడు వస్తావు ?"

"మిమ్మల్ని చూడకుండ, ఒక్క పూట ఉండగలనా ?"

"టైమయిందమ్మా!" అని హెచ్చరించాడు జైలు జవాను

కన్నీళ్లతో వీడ్కోలు తీసుకుంది అరవింద!

* * *

"ఏమయింది అరూ! ఆయన్ని కల్సుకున్నావా ?"

"లేదు ." అరవింద అడ్డంగా తల త్రిపింది

"ఏం దొరకలేదా ?"

"అసలు నేను వెళ్ళలేదు నిన్నఇంటికెళ్ళే సరికి ఈ ఉత్తరం వచ్చిందని పిల్లలిచ్చారు ఇదిచూసాక ఇంక ఎవరి దగ్గరకి వెళ్ళాల్సిన అవసరం కనిపించలేదు!" అంటూ గాఢంగా నిట్టూర్చి కవరు ప్రభాకర్ చేతిలో పెట్టింది ఆమె

ఆశ్చర్యంగా కవరు తెఱిచి ఉత్తరం బయటకు తీసాడు ప్రభాకర్

"నీభర్త విడుదల కావాలనుకుంటే నా దగ్గరకి వెంటనేరా- కాళింది "

అంతే, మరేంలేదు అందులో "రాక్షసి!" అని పళ్ళు పటపట లాడించాడు ప్రభాకర్.

---

# వారఫలం

మహేష్

30-5-1975 శుక్రవారం మొదలు
5-6-1975 గురువారం వరకు

**మేషం** — అధికారులవలన జరగవలసిన వ్యవహారాలు బాగుంటాయి ప్రయాణాలు ఫలిస్తాయి మిత్రుల సహాయం లభిస్తుంది వృత్తిలో మీ ప్రయత్నాలు ఫలిస్తాయి వారం ఆఖరులో మీరు శ్రమపడినా, ఫలితం దక్కదు స్త్రీలకు— ఆరోగ్యం బాగుంటుంది వ్యతిరేకమైన వార్తలను వింటారు

**వృషభం** — మీ కార్యక్రమాలు బాగుంటాయి నూతన వ్యవహారాలు లాభిస్తాయి ఉద్యోగంలో గౌరవం బాగుంటుంది సజ్జన సాంగత్యం లభిస్తుంది సాహసిక వ్యవహారాలు లాభించగలవు వ్యాపారంలో ఆదాయం పెరుగుతుంది స్త్రీలకు— విలాస వస్తువులు కొంటారు బంధుమిత్రులను కల్సుకొంటారు,

**మిథునం** — చేజిక్కిన అవకాశాలు జారిపోవచ్చును వృత్తిలో శ్రమ కలుగుతుంది వారం మధ్యలో ఆర్థిక వ్యవహారాలు బాగుంటాయి విద్యా వైజ్ఞానిక రంగాల్లో ఖ్యాతి లభిస్తుంది ప్రయోజనం గల పరిచయాలు ఏర్పడతాయి స్త్రీలకు— ఆరోగ్యం బాగుండదు సాటివారిలో గౌరవం లభిస్తుంది

**కర్కాటకం** — వృత్తిలో ముఖ్యమైన వ్యక్తులను కల్సుకొంటారు ప్రయాణాలు ఫలిస్తాయి. వారంమధ్యలో ఆందోళనకలుగుతుంది ఉద్యోగంలో కార్యభారం పెరుగుతుంది వారం ఆఖరులో మీ కార్యక్రమాల్లో అనుకూలత లభిస్తుంది స్త్రీలకు— కుటుంబ వ్యవహారాలు బాగుంటాయి బంధువులకు చికాకులు ఏర్పడతాయి.

**సింహం** — మీ కార్యక్రమాలకు మార్పులు వస్తాయి రాజకీయ వ్యవహారాల్లో శ్రమకలుగుతుంది ఆర్థిక వ్యవహారాలు బాగుంటాయి ఉద్యోగంలో గౌరవం లభిస్తుంది వారం ఆఖరులో మీ తాలూకు మనుష్యులే మిమ్మల్ని వ్యతిరేకిస్తారు స్త్రీలకు—ఆరోగ్యం బాగుంటుంది దైవకార్యాలు నెరవేరతాయి

**కన్య** — వృత్తి వ్యాపారాలు ప్రోత్సాహకరంగా ఉంటాయి నూతన వ్యవహారాలు లాభిస్తాయి అనవసరమైన సందేహాలు కలుగుతాయి ఇతరుల నిమిత్తం శ్రమకు గురి కాగలరు వారం ఆఖరులో మీ ప్రయత్నాలు సులువుగా నెరవేరతాయి స్త్రీలకు— కుటుంబ వ్యవహారాలు బాగుంటాయి సంతానానికి సౌఖ్యసంతోషాలు లభిస్తాయి

**తుల** — స్థిరాస్థి వ్యవహారాలు బాగుంటాయి ఉద్యోగంలో గౌరవంలభిస్తుంది విద్యా వైజ్ఞానిక రంగాల్లో మీ కృషి రాణిస్తుంది వ్యాపారంలో నూతనావకాశాలు లభిస్తాయి. వారం ఆఖరులో మీరు అనుకొనేది ఒకటి జరిగేది మరొకటి కావచ్చును స్త్రీలకు—ఆరోగ్యం బాగుంటుంది బంధువులకు సహాయం చేస్తారు

**వృశ్చికం** — వ్యాపార విస్తరణ ప్రయత్నాలు బాగుంటాయి సజ్జన సాంగత్యం లభిస్తుంది ఆర్థిక వ్యవహారాల్లో మొగమాటాలు తగవు. ప్రయాణాలు వాయిదాపడతాయి వారం ఆఖరులో మీ కార్యక్రమాలు నిరాటంకంగా నెరవేరతాయి స్త్రీలకు—వినోద కాలక్షేపాల్లో పాల్గొంటారు పుణ్యకార్యాలు చేస్తారు

**ధనుస్సు** — మీ శ్రమకుతగినఫలితం లభిస్తుంది నూతన వ్యవహారాలు బాగుంటాయి వ్యాపారంలో అనుకూల వార్తలను వింటారు సాహసిక వ్యవహారాలు లాభిస్తాయి ఉద్యోగంలో గౌరవంలభిస్తుంది స్థిరాస్థి వ్యవహారాలు బాగుంటాయి స్త్రీలకు— ఆరోగ్యం బాగుంటుంది సాహిత్య కళారంగాల్లో ఖ్యాతి లభిస్తుంది

**మకరం** — ఉద్యోగంలో గౌరవం బాగుంటుంది ప్రయాణాలు ఫలిస్తాయి ప్రయోజనం గల పరిచయాలు ఏర్పడతాయి రావలసిన డబ్బు అందుతుంది అధికారులవలన జరగవలసిన వ్యవహారాలు బాగుంటాయి సజ్జన సాంగత్యం లభిస్తుంది స్త్రీలకు— కుటుంబ వ్యవహారాలు బాగుంటాయి వినోద కాలక్షేపాల్లో పాల్గొంటార

**కుంభం** — మీ తాలూకు మనుష్యులే మిమ్మల్ని వ్యతిరేకిస్తారు వ్యాపారంలో శ్రమ కలుగుతుంది వారం మధ్యలో మీ కార్యక్రమాలు బాగుంటాయి నూతన వ్యవహారాలు లాభిస్తాయి విద్యా వైజ్ఞానిక రంగాల్లో మీ కృషి రాణిస్తుంది స్త్రీలకు— ఆరోగ్యం బాగుండదు విలాస వస్తువులుకొంటారు

**మీనం** — వ్యాపారంలో ఆదాయం బాగుంటుంది మిత్రుల సహాయం లభిస్తుంది వారం మధ్యలో చికాకులు ఏర్పడతాయి వ్యతిరేకమైన వార్తలను వింటారు వారం ఆఖరులో ప్రయాణాలు ఫలిస్తాయి ఉద్యోగంలో గౌరవం బాగుంటుంది స్త్రీలకు—కుటుంబ వ్యవహారాల్లో శ్రమ కలుగుతుంది నూతన విషయాలను తెల్సుకొంటారు

అతని చేతల్లో ఆ కాగితం నలిగి నామరూపాలు లేకుండా పోయింది

అరవిందను చూసేసరికి అతనికి కన్నీళ్ళ పర్యంతమయింది "అరూ!"

"మీరు బాధపడకండి కాలం కలసి రానప్పుడు తాడే పామై కాటేస్తుందట ఏం చేస్తాం ? ఇప్పుడా మెను ఆశ్రయించటం తప్ప మనకు గత్యంతరంలేదు "

"లాభంలేదు అరూ! కాళింది ఎటువంటిదో నీకు తెలియదు తొందరపడి ప్రేమలేఖ వ్రాసిన ప్రసాద్‌ను ప్రిన్సిపాల్‌తో చెప్పి డిబార్ చేయించింది-వాడుగుండె చెదరి ఆత్మహత్య చేసుకుంటే ఒక్క కన్నీటిబొట్టు రాల్చలేదు సరికదా - పిరికివెధవ అని నలుగురి ముందు అన్నాంది అది మనిషి కాదు అరూ! మానవ రూపంలో ఉన్న కాలనాగు ఆపడగ క్రింద బ్రతకలేకనే పారిపోయి వచ్చాను ఇన్నేళ్ళ తర్వాత మళ్ళీ ప్రత్యక్ష మయింది ఈసారి కాటువేయందే మనల్ని వదలిపెట్టదు తెలిసి దానిముందుకి వెళ్లటం మంచిదికాదు "

అరవింద ధీమాగా నవ్వింది "ఇంతకాలం మనమీదకు ముంచుకు వచ్చే కష్టాలంటూ ఏవీలేవు నాకొక్క అవకాశం ఇవ్వండి జయాపజయాలు ఎవరివో మనమే తేల్చుకుంటాము"

"అరూ !"

"ఎరికివాళ్ళు పదేపదే చస్తారు — ధైర్యవంతుల్ని మరమరణం ఒక్కసారే వరిస్తుంది-అని మీరొకసారి అనలేదూ ?"

ప్రభాకర్ ఆర్ద్రనయనాలతో అరవింద వైపు చూస్తుండిపోయాడు

"ఆమె అడ్రసు దీనిమీద వ్రాసియివ్వండి "

"తప్పదంటావా ?"

"మీకోసం నాకంటి వెలుగు కాపాడుకోవటం కోసం నాకది తప్పదు "

* * *

"అమ్మగారూ! అరవిందమ్మట వచ్చింది " పనిమనిషి చెప్పింది

"లోపలికి రమ్మను"

అరవింద లోపలికి అడుగు పెడుతూ చుట్టూ కలయజూసింది అగదిలో అధునికమైన ఆడంబరాలన్నీ ఉన్నాయి. గదిమధ్యగా సోఫాలో వయ్యారంగా కూర్చొని ఉంది కాళింది

"నేను మళ్లీ పిల్చేవరకు నువ్వు లోపలికి రాకు ఎవ్వరినీ రానీకు "

# మంచిని పెంచినవాడు

పనిమనిషి తలపంకించి వెళ్లిపోయింది

అక్కడ కావల్సినన్ని కుర్చీలున్నాయి — సోఫాలున్నాయి కాళింది కూర్చోమని అనలేదు అరవింద కూర్చోలేదు గదిమధ్యగా స్థాణువులా అలాగే నిలబడి ఉంది అగదిలో నిశ్శబ్దం గా కటింది ఎవరు ముందు నోరువిప్పుతారో ఎవరికీ తెలియటంలేదు అసహనానికి ప్రతిరూపం అయిన కాళింది ఐదు నిముషాలకన్న ఓర్చుకోలేక పోయింది !

"ఎందుకు వచ్చావు ?"

"మీరు రమ్మన్నారని !"

"నేను రమ్మనకపోతే వచ్చేదానివి కాదా !"

> **పుస్తకాల ప్రభావం**
>
> ఫ్రెడరిక్ ఫార్సిత్ రాసిన ప్రముఖ నవల " డే ఆఫ్ ది జాకాల్ " పట్ల స్కాట్లండ్‌యార్డ్ చాలాఅసంతృప్తిగా వుందట మరణించిన వ్యక్తి తాలూకు బర్త్ సర్టిఫికేట్‌తో కొత్త పాస్‌పోర్ట్ ఎలా సృష్టించవచ్చో తెలియజేసే పద్ధతిని రచయిత ఈ పుస్తకంలో కళ్లకుకట్టినట్టు చూపించాట. అంతేకాదు ఈ రచయిత చెప్పిన పద్ధతుల ప్రకారం పాస్‌పోర్టులు సంపాదించడానికి ప్రయత్నించారట ఈ పద్ధతిని ఎలా అరికట్టాలా అని స్కాట్‌లండ్ యార్డ్ తెగ ఆలోచిస్తోందట

"జరిగిందేదో నాకు తెలియదు మీ ఉత్తరాన్నిబట్టి మీకు తెలుసుననుకొని వచ్చాను "

"నీ తెలివితేటలు నామీద ప్రయోగించకు ఏంజరిగిందో, ఎందుకు వచ్చావో చెప్పు "

కటువుగా అంది కాళింది

అరవింద హేళనగా నవ్వింది "అంత తెలివితేటలే నాకుంటే మీదగ్గరికి రాకుండానే ఆయన్ని కాపాడుకునేదాన్ని "

"అంతరాలు తెల్సుకొని మనుషులు మసలుకోవాలి !"

"మిమ్మల్ని అవమానించాలని నేనిక్కడకు రాలేదు-నాగొప్పతనం ప్రదర్శించుకుందామనీ రాలేదు నేనేస్థితిలో ఉన్నానో నాకు బాగా తెలుసు మీ యింటికి వచ్చి మీమీద చెణుకులు విసిరేటంతటి తెలివితక్కువదాన్ని కాదు "

"అంటే ? దెప్పి పొడుస్తున్నావా ?"

ఒక్కడుగు ముందుకు వేసింది అరవింద ఆమె కన్నుల నీరు తిరిగింది " క్షమించండి నేనేం మాట్లాడినా మీకు వింత అర్థాన్నిస్తోంది అది నా దురదృష్టం తెలిసో తెలియకో నా రుకాని, నేనుకాని మీ మనస్సు నొప్పిస్తే మమ్మల్ని క్షమించమని మనస్ఫూర్తిగా వేడుకుంటున్నాను "

"నీ మొగుడు చేసిన అవమానాన్ని ఏ ఆడది సహించదు "

"పోనీ, నా ముఖంచూసి "

" నీవల్ల నాకేం ఒరుగుతుంది ? నాక్కావల్సింది ప్రభాకర్ దిగిరావటం "

" "

"ఈ కాళిందిని ప్రసన్నురాల్ని చేసుకోవాలని ఎందరో పడిగాపులు పడి ఏడుస్తున్నారు ఇంతమందిని లెక్కచేయని నేను తన స్నేహంకోసం పరితపించి పోతున్నానంటే గడ్డిపోచ క్రింద తీసిపారేస్తాడా ? ఏమిటా అహంకారం? ఏంచూసుకొని ఆపొగరు? "

" "

"మాట్లాడవేం ?"

"ఏం మాట్లాడాలో తెలియటంలేదు " అరవింద నిస్సహాయంగా అంది "

"రచయితగారి అర్ధాంగివి ఆ మాత్రం తెలియదూ! తెలుసు నీ కన్నీ తెలుసు. కాని, ఏం తెలియనట్లుంటావు నన్ను మీ ఆయన నానామాటలూ అంటుంటే వంటింట్లో కూర్చుని అన్నీ విన్నావు-నీలో నువ్వు మురిసి పోయావు పాపం ఇక్కడ మాట్లాడ్డం మాత్రం తెలియదుకదూ ?"

"మీ మాటల మధ్యకి రావటం అనుచితమని నేను రాలేదు రాకపోవటమే నా తప్పయితే మీరేశిక్ష విధించినా నేను భరిస్తాను "

"ఈ వెటకారం కబుర్లు నాకు నచ్చవు కాని అసలు విషయం సూటిగాచెప్తా మీ ఆయన ఎందుకు జైల్లో పడ్డాడో నీకు తెలుసా ?"

"తెలియదు "

"నీకు తెలియకపోతేనేం-అతను చెప్పుంటాడుగా! ఏమని చెప్పాడు ?"

"దొంగసరుకులు నిల్వచేసినట్లు విజిలెన్సు వాళ్ల అనుమానం మీద కేసు పెట్టారుట

# ప్రశ్నావళి

కె. రామలక్ష్మి

**వి. ఎస్. ఆర్— హైదరాబాదు.**

వరకట్నాలంటూ మా మగవాళ్లని దుయ్య పడుతున్నారు కన్యాశుల్కము రోజులు మీకు గుర్తు లేక పోవడం విచారకరం ఆనాడు మీ ఆడువారిని వల్లెత్తుమాట అన్నామా ?

ఎందుకంటారండీ, ఆ నాడూ నష్టపడ్డది ఆడదే కద! కాటికి కాళ్లు చాచిన వాళ్లు సహితం లోభులైన తల్లి తండ్రులకి డబ్బుపోసి కన్నెల గొంతుకలు కోయలేదా ?!

కలంకన్నా కత్తి పట్టివుంటే మగవారిపై మీ కక్ష మరింత నెరవేరేదేమో

పొరపాటు నాకు మగవారిమీద కక్ష లేదు మట్టూ సమాజం మారాలోయ్ అంటూ కాకి గోల పెడుతూనే ఆడది మారిపోతోంది మా తాతలనాడు ఎలా పడివుండేవారు ? అని యిద్దైపోయే అతని సంకుచిత తత్వం అంటేనే నాకుఅసహ్యం.

**వి ఆర్ పి ఏలూరు**

ఏమండీ, మీ లాంటి పొగరుకలవాళ్ళ పొగరు ఎలా అణచాలి?

అణచలేరు! గౌరవం యిచ్చి గౌరవం పుచ్చు కోవడం నేర్చుకుంటే మీకు నాదిపొగరుగాతోచదు.

**ఎస్ ఎమ్ ఆర్— రాజాం**

కె ఆర్ గారూ ఒక్క లెటర్‌కైనా జవాబివ్వ లేదు దీనిని పట్టి నీ కెంత మదముందో తెలు స్తోంది

సృష్టికి మూలం, విద్యలకు నిలయం, లక్ష్మి తృకి స్థానం ఆడదానికి వుండకగర్వం మగాడి కెందుకుంటుందయ్యా ?!

**జి. ఎస్ ఎస్ ఆర్- ఎబ్బెర్లు.**

స్త్రీ అనగా అర్థం ?
ఆడది అని కాదా ?!

ఆభావానికి వ్యతిరేకంగా వున్నవారిని ఏమనాలి ?

ఏ భావానికి? మీరనుకుంటున్నవంటింటికుందేలు స్త్రీ అన్నదానికా ? జగంలో సగం అన్న స్త్రీ గురించా మీరడిగేది ?

**ఎస్. ఎస్— ఎమ్మిగనూరు.**

హనుమంతుడు పొగడ్తవల్ల శరీరాన్ని పెంచు కుంటాడు కదా

బాబ్బాబు దీన్ని గురించి నాకేం తెలియదు దీనిమీద పమర్శనా గ్రంథం రాసిన రంగనాయకమ్మ గారికి లేఖ రాయండి. మీ అనుమానం తీరుస్తారు!

**ఆర్. ఎస్ సి— కోసి.**

జీవితం విలువైనదంటారు. మరి కాలానికి విలువ లేదా ?

జీవితాన్ని కాలంతోనే కదండీ కొలుస్తాం!

**ఎ వి ఎస్ ఎన్ తెనాలి.**

సమాజంలో స్త్రీకంటే పురుషులకే ఎక్కువ గౌరవం, మర్యాదలు లభిస్తుంటాయి కుటుంబ వ్యవహారాల్లో ఎక్కువగా జోక్యం కలుగ చేసుకునే వ్యక్తికూడా అతడే. ఏ కారణంవల్ల స్త్రీపురు షుల మధ్య యీ వైరుధ్యం ఏర్పడింది

పోషణభారాన్ని వహించేవాడు పురుషుడు కనుక అనాదిగా అదే దృక్పథం—పాతుకు పోయింది. పోషణ అన్నది డబ్బు ఒక్కటే కాదని, తల్లి, భార్య వాళ్ళచాకిరీకి ఖరీదు కడితే షరాబులింకా

---

షాహుకారు తనమీదకి కేసు వస్తుందన్న భయంతో తనకేం తెలియదని — ఈయనదే తప్పని స్టేటుమెంటు ఇచ్చారుట దాంతో అరెస్టు చేసారు కాని, ఆయన అటువంట వారుకాదు ''

''అలాగని నువ్వు, మీ అయన అనుకుంటే సరిపోతుందా ?''

''సరిపోదు అందుకనే ఆయనకు పడవల్సిన బేడీలు ఈయనకు పడ్డాయి ''

''అంతేకాదు విచారణ జరిగాక శిక్ష కూడ పడుతుంది. ఏడాదో, రెండేళ్లో కఠినశిక్ష వేస్తారు. అప్పుడు రోగం కుదురుతుంది!''

అరవింద కన్నీళ్లుగ్గ పట్టుకుంది ''వారికి శిక్ష పడటమే మీ కానందమా!''

''అవును అటువంటి వాడికి జన్మఖైదు వేసినా చాలదు ''

''దానివల్ల మీకు వచ్చే లాభమేముంది?''

''అడివి మనిషివి నీకేంతెలుస్తుంది ? పగపట్టినా—ప్రతీకారం తీర్చుకున్నా నాబోటి వాళ్లకే తెల్సియాలి పాపం, అంటే అన్నాడు కాని ఇన్నాళ్లకు ఒక్కనిజం చెప్పాడు మీ ఆయన కాగితం పూలకి వాసన లేకపోతే పోనీ ... ఇలాంటి బంగళాల్లో ప్లవర్‌వాజ్‌లో ఉంచుకునే అర్హత యినా ఉంది గడ్డిపూలకేముంది ?... అందరి కాళ్ళక్రిందపడి నలిగిపోవడం మనటం తప్ప

## మంచిని పెంచినవాడు

''అనాలోచితంగా అన్నమాటలకు మీరింతగా శపించకండి నేనిప్పుడు కష్టంలో ఉన్నాను వారికి దూరమైనేమూ, మాపిల్లలిద్దరు ఒంటరివాళ్లమైపోయాము మాకు వారు తప్ప ఎవ్వరూ లేరు ఇప్పుడు మా అందరి జీవితాలు మీ చేతుల్లో ఉన్నాయి మా తప్పులు మన్నించి మమ్మల్ని గట్టున పడెయ్యండి మీ మేలు జన్మలో మర్చి పోము ''

''నాకిలాంటి మాటలంటే చిరాకు నాతో వ్యవహారం నిక్కచ్చిగా ఉండాలి నీకొక్కవల్సిం దేమిటో చెప్పు నాకొక్కవల్సిందేమిటో చెప్తాను ''

''వారు శిక్షపడకుండ విడుదల కావటం కన్న నాకొక్కవల్సిందేముంటుంది ?''

''విడుదలచేస్తాను, నాకు బదులేమి స్తావు ?''

''నాకంత శక్తి ఎక్కడది ?''

''నీ శక్తికి మించినది అడగను!''

''అప్పుడు మీరేది అడిగినా ఇవ్వగలను''

''మాట తప్పవుగా!''

''అంత ఒట్టేయించుకోవల్సినంత అపూర్వమైనది నా దగ్గరేముంది ?''

''నీకు తెలుసు నటించకు!''

''క్షమించండి ఇంటిదీపాన్ని నిలపెడతామన్నవారితో పరిహాసమాడేటంత నీచురాల్ని కాను మీరేం చెప్పినా ఒప్పుకుంటాను. వారిని నాకు దక్కించండి ''

''ఆడినమాట తప్పవుగా!''

చటుక్కున కాళింది పాదాలమీద వొంగి పోయింది అరవింద ''మీకు నా మాట మీద నమ్మకం లేకపోతే వారు విడుదలయి వచ్చేవరకు ఇక్కడే కదలకుండ కూర్చుంటాను ''

''అక్కర్లేదు. నీమాటమీద నాకు నమ్మకం ఉంది ''

''ఎంతచల్లనిమాట చెప్పారు!''

''కాని, ఈ విషయాలేవీ ప్రభాకర్‌కి తెలియకూడదు ''

''నేనిక్కడకువచ్చిన విషయం వారికి తెలుసు! ఎలా దాచటం ?''

''ఆ విషయంకాదు నాకు నువ్విచ్చిన మాట విషయం!''

అరవింద అరక్షణం తటపటాయించింది.

''సందేహిస్తున్నావా ?''

''లేదులేదు వారికి చెప్పను వారికి తెలియకుండానే ఇక్కడికి వస్తాను...''

''సరే, ఇంటికివెళ్ళు.''

''నమస్కారం.''

[ ఇంకా వుంది ]

# మంచిని పెంచి చూడు

విమలా రామం

*(గత సంచిక తరువాయి)*

''అమ్మా! నాన్నగారొచ్చారు

కొడుకు కేకకి ఉలిక్కిపడింది అరవింద. ఆత్రుతగా గుమ్మంలోకి పరిగెత్తింది

''అరూ!''

ఆమె గుండె గొంతుకలోకి వచ్చినట్లయింది కన్నీళ్ళయినా పొంగివచ్చాయి కాని, నోటమాట రాలేదు

''నేనే అరూ! వచ్చేశాను '' ఆమె చేతులు పట్టుకున్నాడు ప్రభాకర్

'వచ్చేసారా నాకు తెలుసు మీరు వచ్చేస్తారని నా ప్రార్థన దేవుడాలకించాడు ''

ఒక్క రెండ్రోజుల్లో పిల్లలు నువ్వూ ఇలా అయిపోయారేమిటి ?'' భార్యని, బిడ్డల్ని బాహుబంధంలో ఇముడ్చుకుంటూ అన్నాడతను

''మీరు మాత్రం చిక్కిపోలేదూ!''

''ఏమిటో ఈ పీడకల అలా హఠాత్తుగా పట్టుకుపోయారు ఉన్నట్టుండి వెళ్ళి పొమ్మన్నారు మరి ఎందుకు అరెస్టు చేశారని అడిగితే — విడుదలయినందుకు సంతోషించక— మీకా వివరాలెందుకయ్యా-అని పైగా వాళ్ళ వేళాకోళం—ఏమిటో ఈ బ్రతుకులకో అర్థం అంటూ కనిపించటంలేదు '' ప్రభాకర్ నిస్పృహతో నేలమీద చతికిలపడ్డాడు



''అయ్యోయ్యో! మీకు మంచినీళ్ళయినా ఇవ్వలేదు నాకు మతి మతిలోలేదు '' అని తన్ను తాను తిట్టుకుంటూ వంటింట్లోకి వెళ్ళిపోయింది అరవింద

ఆమె కాఫీ కలిపి తెచ్చేవరకు పిల్లలతో కబుర్లు చెపుతూ కూర్చున్నాడు ప్రభాకర్.

కాఫీ గ్లాసు అందుకుంటూ, 'కొన్నాళ్ళు పోతే ఈ కాఫీకూడ ఉండదు '' అన్నాడతను

''ఇంక ఆ ఉద్యోగం పోయినట్లేనా?'' అరవింద దిగులుగా అంది

ప్రభాకర్ పేలవంగా నవ్వాడు ''ఎంత పిచ్చిదానివి అరూ! ఉద్యోగంలోంచి తీసేసేవాడు కాకపోతే షాహుకారు జైలుకు పంపిస్తాడా నన్ను? మళ్లీ వేట ప్రారంభించాల్సిందే!''

గాఢంగా నిట్టూర్చింది అరవింద

''అదిసరే, నువ్వు కాళింది దగ్గరకి వెళ్ళావా?''

'ఆఁ! వెళ్ళాను ''

''ఏమంది ?''

''మీరు విడుదలవటానికి తానే సాయపడింది '' అంటూ తలదించుకుంది అరవింద

ప్రభాకర్ పకపక నవ్వాడు ''ఈ జోక్స్ ఎప్పట్నించి మొదలుపెట్టావోయ్!''

''పరిహాసం కాదండీ నిజం! ఆమె మూలంగానే మీరు విడుదలయింది ఒట్టి దురుసుతనం తప్ప మీరనుకున్నంత చెడ్డమనిషికాదు ఆమె ''

''ఏం నీకేమన్నా మత్తుమందు పోసిందా? ఇంతవరకు దాని గురించి మంచిగా మాట్లాడిన వాళ్లని నే నెక్కడా చూళ్లేదు '

మీరిలా మరో ఆడదాన్ని చులకనగా చూడ్డమూ నేనెప్పుడూ చూళ్లేదు

''ఏమిటీ ఆశ్చర్యం! ఈవేళ ఆవిడ వకల్తా పుచ్చుకున్నట్లున్నావు.''

''మీరు చెప్పిన మూడు కోతుల కథ అప్పుడే మర్చిపోతాననుకున్నారా ?''

''ఒకటి చెప్పు నువ్వు ఎవరికయినా ఎప్పుడయినా చెడుతలపెట్టగలవా ?

''ఉహూఁ''

''అలాగే, కాళిందిలాంటి వాళ్ళు ఇతరులకి మంచి తలపెట్టలేరు పాపం, అటువంటి వాళ్లకు ఒకరికి మంచిచేయటం అంటే ఎలర్జీ!'' ప్రభాకర్ నవ్వాడు

'మీలాంటి వాళ్లకు పట్టు సడలించటం ఎలాగ్లో!''

''మాటకు మాట అందిస్తున్నావు ఏం, కాళింది నేర్పిందా?''

''ఎంతయినా మీ మాజీ ప్రియురాలు కదా!'' అరవింద నవ్వింది

''ఏం ? కాజాలు తినాలని ఉందా ?''

అప్పుడన్నట్టు అరవింద తల పంకించింది ప్రభాకర్ చెంపదెబ్బ వెయ్యబోయాడు ఆమె చటుక్కున అతని చేయి పట్టుకొని తన పెదవులకు రాచుకుంది '' . ఈ చేతులతో దెబ్బలు తినాలని నాకెన్నాళ్లనుంచో కోరిక!''

* * *

భుజంమీద జాకెట్టుకున్న చిరుగు కనపడకుండా చీర చెంగు కప్పుకుంటూ ఆ గదిలోకి అడుగు పెట్టింది అరవింద

''ఆయన వచ్చేసారు నాకెంతో సంతోషంగా ఉంది మీ మేలు జన్మలో మర్చిపోలేను .'' అంది అరవింద కాళింది లోపలికి రాగానే

ఆమె నాపాద మస్తకం పరీక్షిస్తూ,

# మంచిని పెంచి చూడు

''నా మాట నేను నిలబెట్టుకున్నాను'' అంది కాళింది

అరవింద ముఖంమీద మందహాసం మాయలేదు ''అప్పుడు మీ కిచ్చిన మాట నిలబెట్టుకుందామనే నే నిక్కడికి వచ్చాను, చెప్పండి''

''ఇప్పుడుకాదు''

''అలాగే! మీ యిష్టం మీరెప్పుడంటే అప్పుడు''

''ప్రభా కొట్టుకు వెళుతున్నాడా!''

అరవింద తల దించుకుంది ''లేదండి మరో ఉద్యోగం కోసం వెతుక్కుంటూ వెళ్లారు''

''ఏం ? షాహుకారు రావద్దన్నాడా ?''

''జైలుకి పంపించిన మనిషి మళ్లీ ఆయన్ని చేరదీస్తాడా? పైగా, అయన కక్కడికి వెళ్లటానికి మనస్సెలా ఒప్పుతుంది?''

కాళింది మాట్లాడలేదు

''మీరు బాధపడకండి ఏడాదికన్న ఏ ఉద్యోగం ఆయనకి నిలబడలేదు అర్ధాకలితో గడపటం, ఆశతో బ్రతకటం మా కివన్నీ మామూలే!'' అని అరవింద నవ్వింది

కన్నార్పకుండా ఆమెవైపు నిమిషంపాటు చూసింది కాళింది ఏదో సిగ్గు ముంచుకొచ్చి తల దించుకుంది అరవింద

''నిజంగా నువ్వెంతో అదృష్టవంతురాలివి అరవిందా!'' మొదటిసారిగా కాళింది గొంతులో ఎనలేని మార్దవం చవి చూసింది అరవింద

ఆమె కళ్లు వింతగా మెరిసాయి ''నిజం అందుకనే నాకు మీ పరిచయ భాగ్యం కలిగింది''

''నువ్వందరి లాంటి దానివి కాదు నీతో మాట్లాడుతుంటే ఎరే, ఎరే నువ్వెళ్లిరా! రేపు మళ్లిరా!'' అని తడబడుతూ పైకి లేచి ప్రక్కగదిలోకి వెళ్లిపోబోయింది కాళింది మళ్లీ వెనక్కి తిరిగి, ''ఓసారి మీ ఆయన్ని కూడ తీసుకు రాకూడదూ!'' అంది

''అలాగే! ఆయనకింకా ఉద్యోగం దొరకలేదుకదా! అంతవరకు స్థిమితం ఉండదు వీలుచూసుకొని తప్పకుండ తీసుకువస్తాను''

*

''ఒక్కదానివే వచ్చావు? ప్రభారానన్నాడా?''

''లేదు వారికింకా తీరిక చిక్కలేదు రెండమూడు రోజుల్లో నేనే తీసుకు వస్తాను'

ప్రక్కనున్న డ్రాయరు సొరుగు తీసి ఒక న్యూసుపేపరు కటింగ్ అరవింద ముందుకి విసిరింది కాళింది ''ఆ ఉద్యోగానికి అప్లయి చేసాడా ?''

ఆ కాగితం పరీక్షగాచూసి, ''లేదనుకుంటాను'' అంది

''ఏం ?''

''పేపరు తెప్పించటంలేదు'' తలదించుకుంది అరవింద

''ఏ లైబ్రరీలోనయినా చూడచ్చుకదా!''

అరవింద మాట్లాడలేదు

''సరే, అప్లయిచేయమను''

ఓక్షణం తటపటాయించి, ''ఆయనకీ తరహా ప్రకటనలమీద నమ్మకంలేదు. అయినవాళ్ళకుకాని ప్రయివేటు కంపెనీల్లో ఉద్యోగాలు రావుట'' అంది ఆమె

''ఆ ఉద్యోగం ప్రభాకిప్పిస్తాను. నువ్వు నాకేమిస్తావు ?''

అరవింద నవ్వింది

''నిజమే అరవిందా! నేను నవ్వుతాలకనటంలేదు''

''మీరిప్పిస్తారన్నందుకు కాదు... ఏమిస్తానని అడిగినందుకు!''

రచనలు, వ్యాసాలు, బొమ్మలు, ప్రశ్నలు మొదలైనవన్నీ పంపవలసిన చిరునామా
సంపాదకుడు,
ఆంధ్ర సచిత్ర వారపత్రిక,
గాంధీనగరం, విజయవాడ-520003



40సం. అనుభవం
వరిబీజము బుడ్డలు బీజకుబు
మొదలగు వ్యాధులకు ఆపరేషన్
లేకుండా గ్యారంటీగా బాగుచేయబడును
వివరములకు
రా అండ్ కో రిజిస్టర్డు ఆసుపత్రి
గౌలిగూడ నయబస్ డిపో ఎదుట,
బాలాజీలాడ్జింగ్ ప్రక్కన, హైద్రాబాద్-12
ఆఫీసుఫోన్ 42870, ఇంటిఫోన్ 38544

REGD
బాధించుచు ముఖ్యంగా ఆలస్యమైన,
క్రమముగారాక పోయిన, బాధతోకూడిన,
లేక ఆగిపోయినబహిష్టకు
SEALED PACKING 28 & 14 TABLETS
AVAILABLE AT ALL CHEMISTS
MFRS SEENU & CO., MADRAS 21



కేసరి కుటీరం
(ప్రైవేట్) లిమిటెడ్
రాయపేట మద్రాసు 14
ఏజెంట్లు సీతారామ జనరల్ స్టోర్సు (ఏజన్సీస్)
విజయవాడ సికిందరాబాదు-
బెంగుళూరు

# మంచిని పెంచి చూడు

కాళిందికే నవ్వువచ్చింది అంతలోనే ఆమె ముఖం ముకుళించుకుపోయింది

"మిమ్మల్ని మొదటిసారి చూసినప్పుడు . ఎంతో అపార్థంచేసుకున్నాను నిజంగా ఇప్పుడు సిగ్గుపడుతున్నాను అప్పుడుమీలో మంచితనం చూడలేక పోయినందుకు "

ఓ క్షణం మాట్లాడలేదు కాళింది "నిన్ను నాల్గుసార్లు చూసాను ప్రతిసారీ ఇదే చీరలో కనిపించావు నీకింకో చీరలేదా?"

" లేదండి " అంది అరవింద సిగ్గుతో కుంచించుకుపోతూ.

"మరి ఎలా గడపగలుగుతున్నావు ?"

అరవింద నవ్వింది "ఇలాగంటే వారే మంటారో తెలుసా! నీకోచీర-నాకో చొక్కా-లాగు అయినా ఉన్నాయి బయటపనిమీద వెళ్ళేటప్పుడు మాత్రమే కట్టుకుంటూ ఒకే బట్టతో గడిపే భార్యాభర్తలు ఈ లోకంలో చాలమందున్నారని — నాకు నిజమేననిపించింది !"

"నేనోచీర ఇస్తాను కట్టుకుంటావా?"

అరవింద నిండుగా నవ్వింది "మీ షరతు ఇదేనా ?"

కాళింది ఉలిక్కిపడింది "అహా! అది కాదు ఊరికినే అడిగాను "

"మీ దయవల్ల ఆయనకుద్యోగం రావాలే కాని అప్పుడీ హీనస్థితిలో మీముందుకి వస్తానా ? నాకేమంచిజరిగినా మీవల్ల అయినట్లు కాదూ !"

కాళింది అవాక్కయిపోయింది.

"మరి వెళ్ళిరమ్మంటారా ?

"ఊం !"

"మీ మేలు "

" మాటి మాటికి అలా అనకు "

"మాటవరసకు చేసనటంలేదు అంతకన్న ఏమీ ఇవ్వలేని దానికి మాటలతో నయినా కృతజ్ఞత తెలపటం ధర్మం!"

"నీ దగ్గర ఏముందో-అదెంత విలువయినదో నాకు తెలుసు హఠాత్తుగా ఎప్పుడో అడుగుతాను అప్పుడు "

" క్షణం సందేహించకుండ నాకున్నదంతా మీ చేతుల్లో పెడతాను "

[ ఇంకా వుంది ]

# ఈ సంఘంలో కుటుంబమే ఇది

( 12వ పేజీ తరువాయి )

ప్రారంభోత్సవంట నన్ను కాసేపు కూర్చోమన్నాడు అక్కడ "

"రాముడు సెకండ్ హాండ్ బుక్‌స్టాల్ పెట్టాడా !! ఎంతమంచిపని చేశాడు !!"

" న్నయ్య మీకీ విషయంచెప్పవద్దన్నాడు"

"ఎందుకనిట?"

"మీకు పరువుతక్కువగా ఉంటుందేమోననిట "

నిట్టూర్చాడు గోపాలరావు

"వాడు తన స్వశక్తిమీద ఒక సెకండ్ హాండ్ బుక్‌స్టాల్ పెట్టుకున్నాడు దీని వల్ల నలుగురిలోనూ పరువుతరగదు పెరుగుతుంది అని రేపు కనిపిస్తే వాడికి చెప్పు ."

"అలాగే నాన్నగారూ "

మనసులో ఆనందం పట్టలేక భార్యను పిలిచి తనే చెప్పాడు ఆ విషయం అంతటితో కామేశ్వరికి తన పెద్ద కొడుకను గురించి గుండెల మీద ఉన్న పెద్ద బరువు తొలగిపోయిన అనుభూతి కలిగింది

అయితే రెండోవాడు కృష్ణ . ఇల్లు వదిలివెళ్లి మూడు రోజులైంది గోపాలరావుకు జ్వరం మొదలయిన తర్వాత అతడు అలా వెళ్ళటం ఇది రెండవసారి చివరకు ఇదే చర్చనీయంగా మారింది ఆ భార్యాభర్తలమధ్య.

* * *

ఆసాయంత్రం నాలుగు గంటలప్రాంతంలో తమ ఇంటి ముందు ఒక స్కూటరు ఆగిన శబ్దం, ఆ వెంట కాలి బూట్ల టకటక-లోపలికి ఎవరో వస్తున్నారన్న సంగతి గ్రహించి లేచి కూర్చున్నాడు గోపాలరావు

ముందు అరుణవచ్చి నమస్కారం చేసి "నాతోపాటు మా అన్నయ్యకూడా వచ్చాడు" అంది ఆమె వెనకే ప్రకాష్ వచ్చాడు లోపలకు

ఇద్దర్నీ సాదరంగా కూర్చోమన్నాడు గోపాలరావు.

శ్యామల గది గుమ్మంలోంచీ తొంగిచూసి-పట్టరాని ఆనందంతో గది రెండో ద్వారంగుండా వంటింట్లో రెండోసారి కాఫీ కాస్తూ కూర్చున్న తల్లి దగ్గరకు వెళ్లింది

[ ఇంకా వుంది ]

# మంచిని పెంచిచూడు

విమలారామం

[గత సంచిక తరువాయి]

"ఏమండీ! ఈవేళ ఆఫీసుకు శలవు కదా! ఒక చోటుకి వెళ్ళాలి వస్తారా?" అని అడిగింది అరవింద

"చిత్తం! దేవీ దాసులం"

"పరిహాసం కాదు తప్పకుండా రావాలి"

"నీమాట ఎప్పుడు కాదన్నాను అరూ!"

"ఆమాట కాదంటారేమోనని భయం!"

"ఏం అంత వెళ్ళననిపించే చోటా అది!"

"అహా! మీరు అనుమానించే చోటు అదీ నా భయం"

"ఈ డొంకతిరుగుడు అంతా మాని—అసలు విషయం చెప్పు" అంటూ ఆమె బుగ్గలు పుణికి పుచ్చుకున్నాడు ప్రభాకర్.

"ఉండండి చెపుతాను మధ్యలో అడ్డు రాకుండా వినండి ఏం?"

"చిత్తం!".

"కష్టంలో ఉన్నప్పుడు దాన్ని గడిపి గట్టెక్కించమని దేవుడికి మనం మొక్కుకుంటాము ఆ కష్టం గడిచినప్పుడు ఆ దేవుడి మొక్కు తీర్చటం మన ధర్మం కాదంటారా?"

"ఓహో! అదా సంగతి మొగుడికి ఉద్యోగం ఇప్పించమని వెంకటేశ్వరుడికో.. వేణుగోపాలునికో మొక్కుకున్నావని చెప్పక ఈ ఉపోద్ఘాతం అంతా ఎందుకు? గుడికి వెడదామంటే రానంటానని భయమా?"

"కాదు అంతకంటె పవిత్రమైన చోటికి వెళ్ళాలి దేవుని మించిన దేవతను దర్శనం చేసుకోవాలి!"

"అబ్బ రచయితగారి అర్ధాంగి ననిపించుకున్నావు కాని ఈ సస్పెన్సు కట్టిపెట్టి అసలు విషయం సూటిగా చెప్పవే చినదానా!"

"దేవుడయినా పిలవకుండా పలకడు కాని, ఈ దేవత కోరకుండానే వరమిచ్చింది అందుకనే, మనం తప్పకుండా వెళ్ళాలి"

"ఏమిటీసోది ఇంతకీ ఆ దేవత మనిషా—జాయా?—"

అరవింద వెన్నెల కురిసేలా నవ్వింది. "గతంలో ఎలాంటి దయితే నేం—ఇప్పుడు వెన్నకన్న మెత్తని మనసుకల మనిషి"

"అమ్మాయ్! అసలు సంగతి సూటిగా చెప్పొద్దని తానే చెప్పిందా?"

"కొన్ని విషయాలు ఒక్క ముక్కలో చెప్పగలిగుండీ పది పేజీలు పెంచుతారు—మీ రెందుకని?" అని అరవింద సవాలు చేసింది

"అదే కథలో టెంపో అంటే!"

"మీ అడుగు జాడల్లో నడిచే నేనూ అదే చేస్తున్నాను లెండి"

"ఇంక కబుర్లు కట్టిపెట్టి గుడికి ఏం తీసుకువెళ్ళాలో చూడు"

"మనం మంచి మనసుతో వెడితే చాలు—కానుకలామెకు తీసుకుపోనక్కర్లేదు"

"ఇంతకీ ఆ మహాతల్లి ఎవరు బాబూ! అరగంటనుంచి పురాణంతో చంపేస్తున్నావు"

"మీ కుద్యోగం ఇప్పించిన మనిషి!"

"నా కెవరో ఇప్పించలేదు ఇంటర్వ్యూలో సెలక్టయ్యాను నాకు వచ్చింది అంతే!"

"ఖచ్చితంగా మీరు వస్తుందనుకున్న ఉద్యోగాలెన్నో రాలేదు ఈసారి ఇంటర్వ్యూ పాడు చేశానని మీరు బాధపడినా ఇది వచ్చింది ఈ నిజాన్ని మీరప్పుడే మర్చిపోయారా?"

"ఇంతకీ నువ్వనేదేమిటి? ఆవిడెవరో దయతలచి నాకుద్యోగం ఇప్పించిందంటావ్ నా ముక్కు మొహం తెలియని దానికి నామీద అంత జాలెందుకుట? అదీకాక నీకు మాత్రం ఆవిడెలా తెలుసు?" అంటూ అరవిందని పరీక్షగా చూశాడు ప్రభాకర్

"క్లిష్టపరిస్థితుల్లో ఉన్న మన కుటుంబాన్ని సమయానికీ విధంగా కాపాడిందామె సదుద్దేశ్యం లేనిదయితే మనకింత సాయం చేస్తుందా?"

"ఉద్దేశ్యం మంచిదా—చెడ్డదా అన్నది చేసిన మనిషి తత్వంమీద ఆధారపడి ఉంటుంది. ఇంతకీ ఎవరో చెప్పు—మనకీ ఆనందం మూడు కాలాలపాటుంటుందో—లేక మూణ్నాళ్ల ముచ్చటో చెప్పేస్తాను"


"ప్రతి మనిషిలోను కొద్దో గొప్పో మంచి తనం అంటూ మిగిలి ఉండకపోతే ఈలోకం లంతా ఎప్పుడో శ్మశాన వాటికక్రింద మారిపోయేదని—మీరొక సారనలేదూ!"

ఒక్కక్షణం అరవిందవైపు సాలోచనగా చూశాడు ప్రభాకర్ అతని ముఖంలో మారే రంగుల్ని పరికిస్తూ క్షణాలు లెక్కపెట్టింది ఆమె చటుక్కున అరవింద భుజాలు పట్టుకుంటూ, "కాళింది! కాళింది! అవునా! అవునా?." అని పళ్ళు పటపట కొరికాడు అతను

అరవింద తలదించుకుంది

"నాకు ముందే ఎందుకు చెప్పలేదు?" అరిచాడతను

"ఏమని చెప్పమంటారు? మంచి మనస్సుతో మనకు సహాయం చేస్తానన్న మనిషి మీద కక్షకట్టమని ప్రోత్సహించమంటారా? కోరని వరం ప్రసాదిస్తానంటే కాలదన్నుకోమంటారా? అప్పుడే నేను మీకు చెప్పంటే



డా పి వి కె రావ్, B.A., సెక్స్ స్పెషలిస్ట్



వైద్యవిద్వాన్ — వైద్యాచార్య
హస్తప్రయోగం, నరముల బలహీనత, అంగము చిన్నదగుట, శీఘ్రస్కలనము, శుక్లనష్టము, సుఖరోగములకు, మానసిక వ్యాధులకు శాస్త్రీయ చికిత్స, విదేశ యంత్రాల తో ప్రత్యేక చికిత్స, పోస్టుద్వారా కూడా చికిత్స గలదు

రావూస్ క్లినిక్
టి బి రోడ్, తెనాలి ఫోన్ 700

వైద్యము

నత్తియుందా? బాగుగా మాట్లాడుటకు డా సూరత్‌కర్ "అంటిస్టామర్ సెట్టు" వాడండి అనేకులు లాభపడ్డారు ఉత్తరాలు ఇంగ్లీషులో వ్రాసి, 50 Ps Stamp జతచేసి పంపండి

Ramakant Brothers,
480, Shanwarpeth, Poona 30

WHEN NATURE FAILS

New Super Height మరింతఎత్తు, పొడుగు కాగలరు (2నుండి 8అం వరకు పూచీ)

For Super Heightness

మీరు పొడుగు పెరగ దలచుకుంటే ప్రపంచప్రఖ్యాతి పొందిన మా హైటెక్స్ HYTEX ఔషధాన్ని వాడండి వయోపరిమితిలేదు స్త్రీలు, పురుషులు కూడా పుచ్చుకోవచ్చు HYTEX is a great name and meant for popular people వెల బుడ్డి 1 కి (20 Tabs) Rs 4 75 పోస్టేజి అదనం 3 Phails (60 Tabs) Rs 11-25 Postage free

SCIENCE HAS SOLVED THE PROBLEMS

STOP GREY HAIR ఎన్నివారలగా అగుపించండు మీరు పిన్న వయస్సులో ముసలివాళ్ళలాగ కనిపించరాదు (Feel) Unobtainable anywhere else in the world సంవత్సరములుగా జరిపిన పరిశోధన ఫలితమే బాల్ కాలా తేల్ BAL KALA TEL Brilliantine Hair Colour అద్భుతముగ తెల్లజుట్టును శాశ్వతంగా నల్లగా చేస్తుంది వెల బుడ్డి 1కి Rs 4 only పోస్టేజి అదనం 3బుడ్లు Rs 8 80 పోస్టేజి ఉచితం తల తెల్లగాగాని, రంగువెంట్రుకలుగాని ... ఇంగ్లీషులో వ్రాయండి

M/S VICTORIA COMMERCIAL COY,
A M W (-/75) Flat Door No 3383X,
Beat No 1, Ambala Cantt 133001 (N I)

# మంచిని పెంచి చూడు

మీ అరూని, పిల్లల్ని ఈవేళ కళకళలాడుతూ చూసుకో గలిగేవారా మీరు?"

"ఛీ! ఈ సంగతి విన్నాక నాకు ఒంటిమీద తేళ్లు జెర్రులు ప్రాకినట్లుగా వుంది ఈ శరీరం ఎవరికో అమ్ముకున్నట్లుగా. ఛీ ఛీ! ఇంత బ్రతుకూ బ్రతికి"

"మీరలా ఎందు కనుకోవాలి? మీరేం అన్యాయం చేసి సంపాదించలేదివన్నీ—మీరు ద్యోగం చేస్తున్నారు వాళ్లు జీతం ఇస్తున్నారు అంతే! అంతకుమించి ఇందులో తప్పేముందని!"

"ఆత్మవంచన చేసుకోవటం ఎప్పటినుంచి నేర్చుకున్నావు అరూ!"

"మీ రాత్మనింద మానేస్తే నాది ఆత్మవంచన అనిపించదు ఒక్కక్షణం ఆలోచించండి కొండల్లో, అడవుల్లో దురుసుగా ప్రవహించే నదిని మాత్రమే చూశారు మీరు ఆ నీళ్లే సమతలంమీద ప్రవహించాక సూర్యరశ్మికితేటతేరి మధురజలంగా మారిపోతాయి ఆ నది, ఈ నది ఒక్కటి కాదని మొండిపట్టు పడితే నేనేం చెప్పగలను? నేను కళ్లారా చూసాను మీరు చూడలేదు ఇప్పుడు నాతో రండి చూడండి అప్పటికీ నమ్మలేకపోతే మీరేంచేసినా అడ్డు పెట్టను ఈ ఉద్యోగానికి రాజీనామా ఇస్తానన్నా బాధపడను మీతోటే నాజీవితం అర్ధాకలితో ఉండమన్నా, కళకళలాడుతూ ఉండమన్నా—ఈ జీవితాన్ని శాశించేది మీరుకాక మరెవ్వరు? మీరు చెప్పిన విద్యేనండీ! ప్రతిమనిషిలోనూ మంచిని చూడటం ఒక్కటేనాకు తెలుసు—ఆనాడు అనాథ శరణాలయంనుంచి నన్ను తెచ్చుకున్న మీలోని దైవాన్ని నేను ప్రతి మనిషిలోనూ చూస్తానండీ!" అంటూ అతని గుండెలమీద వాలిపోయింది అరవింద

ఆమె కళ్ళు అశ్రుపూరితాలయ్యాయి. ప్రభాకర్ చంచలించి పొయ్యాడు

*

"ఈగదిలో కూర్చోండమ్మా! అమ్మగారిప్పుడే వచ్చేస్తున్నారు" అని పనిమనిషి డ్రాయింగ్‌రూమ్ చూపించింది

అరవింద భర్తతో, పిల్లలతో ఆగదిలో అడుగుపెట్టింది గతంలో అక్కడికెన్నోసార్లు వచ్చింది ఎప్పుడూ కూర్చోమని కాళింది అడగలేదు తనావిషయమే ఆలోచించలేదు కాని, ఇప్పుడు భర్తతో వచ్చాక... పైగా

**చేదు నిజాలు**

తాగితే ఒకనాడు తప్పు
తాగనివాడికే యీనాడు మెప్పు
తిరిగితే ఒకనాడు తప్పు
తిరక్కపోతే యీనాడు దెప్పు
పరువేముఖ్యం ఒకనాడు
పదవేముఖ్యం యీనాడు
నీతికి నిలిచా రొకనాడు
అవినీతికి వాలిన రీనాడు
గురువే దైవం ఒకనాడు
గురువుకు నామం యీనాడు

— అలపర్తి హరిప్రసాదరావు

ఇప్పటి కాళింది గురించి ఎంతో చెప్పాక అతన్ని అలా నిలబెట్టటం తనకే సిగ్గనిపించింది

"కూర్చోండి ఆమె చూసిందంటే బాధపడుతుంది!" అంది అరవింద

ప్రభాకర్ మౌనంగా కూర్చున్నాడు పిల్లలిద్దరూ ఏదో గుసగుసలాడుకుంటూ తండ్రిపక్కనే కూర్చున్నారు అరవింద గోడలమీదున్న తైలవర్ణ చిత్రాలు పరికిస్తూ తచ్చాడుతూంది కాని, ఆమె దృష్టంతా కాళింది రావాల్సిన గుమ్మం మీదనే ఉంది

ఐదు నిమిషాలు అతికష్టంగా గడిచాయి ప్రభాకర్ కళ్ళు తన్నెదుర్కొనేసరికి రెండుసార్లు అపరాధిలా తల త్రిప్పుకుంది అరవింద

ఆఖరికి గుమ్మం దగ్గర చప్పుడయి అంతా చటుక్కున అటువైపు తిరిగారు పనిమనిషి ప్లేటులో ఏవో ఫలహారాలు తీసుకువచ్చి వాళ్ళ ముందు పెట్టింది

మంచినీళ్లతో ఆమె రెండోసారి వచ్చినప్పుడు, "ఆవిడేరమ్మా!" అని అడిగింది అరవింద

"వస్తున్నారమ్మా! ఇప్పుడే ఇదిగో వచ్చేస్తారు మిమ్మల్ని ఫలహారం చేస్తూండమన్నారు

"ఫర్వాలేదు వారినికూడారానీ కాసేపు కూర్చుంటాము" అంది అరవింద

పనిమనిషి వెళ్ళిపోయింది మరో పది నిమిషాలు గడిచాయి కాళింది రాలేదు పిల్లల దృష్టి ఫలహారాలమీద—పెద్దవాళ్ళ దృష్టి గది గుమ్మంమీద—ఎవ్వరూ కదలటంలేదు

ప్రభాకర్‌వైపు చూడ్డానికే భయపడుతోంది అరవింద! ఆమెకంత కంగారూ

(44వ పేజీ చూడండి)

కంగారు ఎక్కువ కాసాగింది మనస్సులోని శక్తి ఎన్నగిలపోగింది

ఉన్నట్టుండి పోర్టికోలో కారు స్టార్టయిన శబ్దం వినిపించి ఉలిక్కిపడింది అరవింద చటుక్కున బయటకు పరిగెత్తింది ఆమె వీధి గుమ్మంలో కడుగుపెట్టేసరికి కారు మెయిన్‌గేటు దాటి వెళ్ళిపోయింది డ్రయివ్ చేస్తున్నది ఎవరోకాదు కాళింది!

అయోమయంగా వెనక్కి తిరిగింది అరవింద పనిమనిషి బయటకు వస్తూ "అమ్మగారేదో అరిజెంటు పనిమీద ఎళ్ళారమ్మా!" అంది

నిస్సత్తువగా "చెప్పకుండానే వెళ్ళిపోయారా?" అంది ప్రక్కకి చూసేసరికి ప్రభాకర్ నిలబడి ఉన్నాడు కళ్ళు చీకట్లు క్రమ్మినంత పనయింది ఆమెకు

'అమ్మగారీ కవరు మీ కివ్వమన్నారమ్మా!'' అంది పనిమనిషి

ఆశ్చర్యంగా దాన్ని అందుకుంది అరవింద ఆమెను పొదివి పట్టుకున్నాడు ప్రభాకర్ అరవింద వణికే చేతులతో కవరు తెరిచి కాగితం బయటకు తీసింది గజిబిజిగా వున్న ఆ అక్షరాలలో కాళింది మనస్సుని చదవసాగింది

'అరవిందా!

ఆనాడు పిలవని పేరంటంగా మీ ఇంటికి వస్తే ఉన్న ఒక్క కుర్చీ నాకిచ్చి నేనువిన్న సూటీపోటీ మాటలన్నా ఎక్సలంగా నీ వంటింటి గదిలోనే కూర్చుండిపోయావు నే నింటికి పిలిచి పది కుర్చీలున్నా కూర్చోమని మాట్ల వరసకయినా అనలేదు నువ్వెప్పుడూ కుర్చీ వైపన్నా చూడలేదు ఈ వేళయినా కమ

# మంచిని పెంచి చూడు

(8వ పేజీ తరువాయి)

రంపాక కూర్చుంటావేమో ననుకున్నాను కాని, నేను నొచ్చుకుంటానని నీ భర్తని కూర్చోమన్నావు కాని— నువ్వుమాత్రం అలాగే నిలబడ్డావు ఆ మాట విన్నాక—విన్నా స్థితిలో మాశాక నా కింక నీ ముందుకి రాగల ధైర్యం లేకపోయింది నీలాంటి క్రమశిక్షణ కలవాళ్ళముందు నాలాంటి చపల మనస్కులు ఎప్పటికీ నిలబడలేరు!

కాగితం పూలు కలకాలం ఉండచ్చు అసహ్యంగా అందరికీ చిరాకనిపించేలా తయారవుతాయి జీవంలేని ఆ పూలకి ఆకర్షణ ఎక్కడుంది? మరి గడ్డిపూలు క్షణికాలే అయినా సజీవంగా కమ్మని మట్టివాసనలు వెదజల్లుతూ అందర్నీ ఆకర్షిస్తాయి వాటికి పెద, గొప్పా వివక్షతలేదు ఆ నిజం—నిన్ను చూశాకనే నాకు తెలిసింది అరవిందా!

ఇకనయినా కుర్చిలో కూర్చొని ఈ నాల్గు ముక్కలూ చదువు అరవిందా!

అంతవరకు చదివి ప్రభాకర్ వైపు చూసింది ఆమె అతనామెను నడిపించి డ్రాయింగ్ రూమ్‌లోకి తీసుకువెళ్ళాడు

పెడ్డించిన విస్తరివంటి నా జీవితంలో విశృంఖలతే కాని విచక్షణ అన్నది శూన్యం అయిపోయింది పెద్దవాళ్ళ ఆడంబరాలతో ప్రతికటం నేర్పారుకాని—అంత కరణ ఎలా పెంపొందించుకోవాలో మచ్చుకయినా చెప్పారుకాదు అందుకనే ప్రభాకర్‌వంటి అమృత హృదయుణ్ణికూడ నా అహంకారంతో గుప్పిట్లో పెట్టుకోవాలనుకున్నాను అందుకనే అతడు నన్ను చీదరించుకు వెళ్ళిపోయాడు అతడే నా జీవితంలో ప్రవేశించి వుంటే నే నింతకాలం ఇలా మూర్ఖంగా వుండేదాన్నికాదు! ఎప్పుడో నీ స్థానం ఆక్రమించుకొని వుండేదాన్ని ప్చ్! నాకా అదృష్టం లేకపోయింది!

స్థిరజీవితమంటూ లేక విచ్చలవిడిగా సంచరిస్తున్న నాకు హఠాత్తుగా తారసపడ్డాడు ప్రభా నాకు లేని సుఖసంతోషాలు ఏ ఆడదీ అనుభవించకూడదన్న మూర్ఖత్వంతో మీ యింటికి వచ్చాను అక్కడేం జర్గిందీ నీకు తెలుసు


ఎలాగయినా అతనికి పరాభవం చేయాలని నా కాళ్ళమీద పడేలా చేసుకోవాలని అంత పని చేశాను విజిలిన్సు ఆఫీసరు, డి ఎస్ పి వీళ్ళంతా క్లబ్బులో మెంబర్లు నేనంటే వ్యామోహం కాబట్టే ప్రభాకర్‌ని జైల్లో పెట్టించటం, విడిపించటం నా యిష్ట ప్రకారం జరిగాయి ఈ క్షణంవరకు డబ్బుతోటి, దర్పంతోటి ఏ పనైనా చేయగలనను కునేదాన్ని—చాలవరకు అలాగే చేసుకుంటూ వచ్చాను

కాని, డబ్బు చేయలేని పనులు కొన్ని ఉన్నాయని ఇప్పుడిప్పుడే తెల్సివచ్చింది

అరవిందా! నీ మాటలు—ఒకసారి మననం చేసుకుంటే నా కిప్పుడిప్పుడే నిజం తెలుస్తోంది—నేనెన్నో సంగతులు దాచగలిగా ననుకున్నాను కాని, నువ్వన్నీ నా మాటల్ని బట్టి గ్రహించావు ప్రభాకర్ జైల్లో పడటానికి కారణం నేనేనని నీకు తెలుసు అయినా నువ్వు నా దగ్గఱకే వచ్చావు నా మాటల్లోని కటుత్వానికి చలించకుండా— గోవు కసాయివాణ్ణి నమ్మినట్టు—నువ్వు నన్నే ఆశ్రయించావు నా షరతు లన్నిటికీ అంగీకరించావు

ప్రభాకర్ పరాభవింపబడాలని కసి అత డవమానంతో క్రుంగిపోతుంటే హాయిగా నవ్వుకోవాలని కసి ఆమాటే అతని ముఖాన్ననాలని కసి నాకు దక్కని సుఖమింకెవరికీ దక్కకూడదనే అహం ఈ వలయంలో ఉడికిపోయాను మీ సుఖాన్ని కబళించాలని ఎంత చేశాను

బహుశ, అదికూడ నువ్వు గ్రహించావు అందుకనే, అంత ధైర్యంగా నీ భర్తను తీసుకొని నా దగ్గఱకి వచ్చావు పగను పగతోటే చల్లార్చటం నీ తత్త్వం కాదు



అందుకనే – నీ జీవితాన్ని చక్కదిద్దుకో గలిగావు–నాలోని అహంకారాన్ని అణచివేయ గలిగావు

"కాళ్ళమీద ఎడవేసుకొని ఏం చేసు కుంటావు–నాలా హృదయంలోకి తెచ్చుకో!" అని చెపుతూ నాయింట అడుగు పెట్టావు

మంచితనంతో ఒక మనిషిని గెలవటం నాలాంటి మందబుద్ధులకి చేతకాదు అందుకనే ఇలా ఓడిపోయాను. ప్రభాకర్‌కి ఈ 'ముఖాన్ని చూపించలేక పిరికిదానిలా పారిపోతున్నాను నన్నొక్కసారి క్షమించమని ప్రభాకి చెప్పు అరవిందా!

ఎల్లప్పుడు నీ క్షేమాన్ని కోరే —

— కాళింది

(అయిపోయింది)

